

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 20, ఆగస్టు 2025 పేజీలు - 8


# జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతలేదు

## – సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్





గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః యూరియాకు జిల్లాలో ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ అన్నారు. మంగళవారం మండలం లోని పొనుగోడు గ్రామంలో పిఏసిఎస్, లక్ష్మీనారాయణ ఎరువుల దుకాణం, అంగన్‌వాడి కేంద్రం, జడ్‌పిహెచ్‌ఎస్‌లను ఆకస్మీకంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిఏసిఎస్ గోదాంలో 44.5 మెట్రిక్ టన్నులు, లక్ష్మీనారాయణ ఎరువుల దుకాణంలో 15 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నదని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని ముందుగా యూరియా కొనుగోలు చేసి నిల్వ చేయరాదని, ప్రత్యామ్నాయంగా నానో యూరియా కూడా అందుబాటులో ఉందని, నానో యూరియా కూడా రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేశారు. చిన్నారులచే ఏ నుండి జడ్ చార్టర్‌లో ఏ ఫర్ ఆపిల్ నుండి జడ్‌ఫర్ జీబ్రా వరకు చదవడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం భోజనం, గుడ్లు పరిశీలించారు. గర్భిణీలు, బాలింతల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 4వ తరగతి గదిలో విద్యార్థులచే ఇంగ్లీష్ పదాలను చదవిపించారు. బాగా చద వటం తో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల కొరకు తయారు చేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు. జడ్‌పిహెచ్‌ఎస్‌నందు పదవతరగతిలో ఫిజిక్స్ సబ్జెక్టుకు సంబంధించిన నోట్స్ చూసి, విద్యార్థులచే కాన్ కేవ్ లెన్స్ బొమ్మ లకి సంబంధించి వాటిని డిజిటల్ బోర్డుపై వేపించారు. విద్యార్థులు మం చిగా నోట్స్‌లు రాస్తున్నారని, బాగా చదువుతున్నారని ఇలాగే చదివి వార్షిక పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకుని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పాఠశా లలో బాగా చదువు చెప్పుతున్నారని మా కుమారుడు విహాన్ ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తే సరిగా చదువు రాకపోయేదని ఈ పాఠశాలలో చేర్పిం చిన తరువాత బాగా చదువుకుంటున్నాడని అందె శ్రీను అనే వ్యక్తి కలెక్టర్‌కు చెప్పారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కవిత, మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్, హెచ్‌ఎం వెంకటరెడ్డి, నర్సకుమారి, ఉపాధ్యాయులు సందీప్, ప్రభాకర్, పిఏసిఎస్ సిబ్బంది, సురేష్, అంగన్‌వాడి టీచర్ ఉమా ఉన్నారు.

# స్వయం సహాయ సంఘాల సభ్యులకు అక్షర జ్ఞానం

- నిరక్షరాస్యులైన సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యం
- జిల్లాలోని చదువురాని మహిళా సంఘాల సభ్యుల గుర్తింపు
- వీరికి నేటి నుంచి శిక్షణ ప్రారంభం
- ఉల్లాస్ యాప్‌లో వివరాల నమోదు



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక పాఠాలు చెబుతున్న ప్రభుత్వం.. అక్షరాలు దిద్దించటానికి కూడా సిద్ధమైంది. మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యు లైన సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మరో అడుగు ముందుకేసింది. ఇందులో భాగంగా జిల్లాలోని చదువురాని మహిళా సంఘాల సభ్యులను గుర్తించటం ప్రారంభించారు. గుర్తించిన వారి వివరాలను గ్రామ సంఘం సహాయకులు చరవాణిలో ఉల్లాస్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. వీరికి నేటి నుంచి జిల్లా గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ ఆధ్వర్యంలో తరగతులు ప్రారంభించనున్నారు.

మిగతా 2లో

### ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల అవకతవకల పై

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సీరియస్



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః నియోజకవర్గ పరిధిలోని జాన్‌పహడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళ వారం సీరియస్‌గా స్పందిం చారు. అవకతవకల విషయం వైరల్ అయిన వెంటనే సదరు జాన్‌పహడ్ పంచాయతీ కార్యదర్శి వెంక టయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేయడం జరిగింది. ఒకట్రెండు రోజుల్లో వెంకటయ్యను అరెస్టు చేయనున్నారు.

# బిజెపి జిల్లా పధికారులకు నియామక పత్రాలు అందజేత

## జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి

వివరాలు 8లో

# సమస్యలు సృష్టించే వ్యక్తుల పై నిఘా ఉంచాలి

## పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పాత నేరస్తులు, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికల పై నిఘా ఉంచాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా అన్నారు. మంగళవారం పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నందు ముందుగా సిబ్బంది కవాతు, సిబ్బందిలో సమన్వయంను పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎస్పికి డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, ఎస్సై గోపికృష్ణ, స్టేషన్ సిబ్బంది స్వాగతం తెలిపారు. సిబ్బంది పరికరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, క్రమశిక్షణతో పని చేయాలి స్నేహపూర్వక పోలింగ్ నిర్వహిస్తూ ప్రజల అధిమానం పొందాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్‌ను, గ్రామాల హద్దులను, కేసు రికార్డ్స్‌ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలి రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలి అన్నారు. స్టేషన్ పరిధిలో గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి.

మిగతా 2లో

మాజీ జెడ్పిటిసి

# పాశం సురేందర్ రెడ్డి ఎల్ఓసి అందజేత



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వచ్చిన ఎల్ఓసిని మర్రిగూడ మండల మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి కుదాబక్షపల్లి గ్రామం సాయిబండ తండాకు చెందిన ఆంబోతు బల్పం మూడు లక్షల 50 వేల రూపాయల (3,50,000) ఎల్‌వోసినీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పందుల పాండుగౌడ్, సురేష్, ఆంబోతు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం పార్టీయే

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : పేదప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని, అధికారం ఉన్నా, లేకున్నా సిపిఎం ప్రజాసమస్యల పరిష్కారాని కై ఉద్యమాలు నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ అన్నారు. మోత్కూర్ పట్టణంలో జరుగుతున్న ఆత్మకూర్, గుండాల, అడ్డగూడూర్, మోత్కూర్ మండలాల రాజకీయ శిక్షణా తరగతులలో భాగంగా రెండవ రోజు మంగళవారం పార్టీ విశిష్టత – నిర్మాణం అంశంపై బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దోపిడీ వర్గ శక్తులకు వ్యతిరేకంగా పేదప్రజల హక్కుల కోసం సిపిఎం పార్టీ అవిశ్రాంతంగా పోరాడుతూ, హామీల అమలుకై ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. కేంద్రంలో మూడు సార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రజలపై పన్నుల రూపంలో అనేక బారాలు మోపిందని, మతతత్వ ఏజెండాతో ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందని, దేశంలో ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రజల్లో ఆర్థిక అసమానతలను పెంపొదిస్తుందని వివరించారు. పెట్టుబడి దారులకు 90 శాతం సంపదను దోచిపెట్టి సామాన్య ప్రజలను, రైతులను ఆర్థికంగా వెనుకబాటుకు గురించేస్తుందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక వ్యవసాయ రంగం నిర్వీర్యం అవుతుందని, మన దేశం నుండి ప్రపంచ దేశాలకు ఎగుమతి అవుతున్న అనేక రకాల వ్యవసాయ ఎగుమతులకు సుంకాలు విధించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ కార్యకర్తలు ప్రజలకు వివరించి ప్రజాసమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, రాచకొండ రాములమ్మ, మోత్కూర్, ఆత్మకూర్ ఎం అడ్డగూడూర్ మండలాల కార్యదర్శులు గుండు వెంకట నర్సు, వేముల బిక్షం, బుర్రు అనిల్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు పైళ్ల రాంరెడ్డి, కురిమేటి యాదయ్య, కందుకూరి నర్సింహా, దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో

# ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయనిధి

– ఓబిసి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజా ప్రభుత్వంలో ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయ నిధి ఓబిసి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇప్పర్తి గ్రామ పంచాయతీకి చెందిన జావిని పద్మమ్మ భర్త కీ.శే జావిని లింగారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును వైద్య ఖర్చులు నిమిత్తం లబ్ధిదారునికి రూ.30,000 అందజేసినారు. ఈ కార్యక్రమంలో చీమల రాజు యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, చీమల లింగయ్య, మద్ది లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు తావు లేదు

- గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు ఎస్.పి రాజ్ కుమార్

- ఇందిరమ్మ గృహాలను తనికి చేసిన పిడి



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గూడు లేని నిరుపేదలకు గూడు కల్పించడమే లక్ష్యంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు తావు లేదనీ నల్గొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు ఎస్.పి రాజ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించిన నమూనా ప్రకారం నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళు లబ్ధిదారులు ఇళ్లను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఐన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికీ ప్రారంభం కాని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందన్నారు.ఆయన వెంట మండల గృహ నిర్మాణ శాఖ ఏ.ఈ అనిల్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, లబ్ధిదారులు ఉన్నారు.

# స్వయం సహాయ సంఘాల సభ్యులకు అక్షర జ్ఞానం

(మొదటిపేజీ తరువాయి)

**ఆరు నెలల పాటు తరగతులు**

జిల్లాలో మొత్తం 28749 మహిళా సంఘాలు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 2975497 మంది సభ్యులు ఉన్నారు. ఆయా గ్రామ సంఘాల సహాయకులు 1141 మంది ఉన్నారు. జిల్లాలో 61779 మందిని నిరక్షరాశులుగా గుర్తించారు. వీరిలో 51876 మంది వివరాలను చరవాణి ద్వారా ఉల్లాస్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. వీరికి స్వచ్ఛందంగా చదువు చెప్పడానికి ఆయా గ్రామాల్లో 10, ఇంటర్, డిగ్రీ చదివిన 5024 మందిని వాలంటీర్లుగా నియమించారు. 10 మంది సభ్యులకు ఒక వాలంటీర్‌ను నియమించి వారికి విద్యాశాఖ ఆధ్వర్యంలో చదవటం, రాయటం ఎలా నేర్పించాలో శిక్షణ అందిస్తారు. వీరికి నేటి నుంచి నిరక్షరాస్య మహిళలకు తరగతులు చెప్పనున్నారు. శిక్షణ ఆరు నెలల పాటు కొనసాగనుంది. మహిళలకు ఒక పెన్సిల్, నోట్ బుక్, వాచకం ఇవ్వనున్నారు.

**ఓపెన్ స్కూల్‌లో చేర్పించడానికి..**

అక్షర జ్ఞానం ఉండి 10వ తరగతి, ఇంటర్మీడియేట్ పూర్తికాని మహిళలను కూడా గుర్తించారు. వీరిని తెలంగాణ ఓపెన్ స్కూల్(టాస్)లో చేర్పించి పరీక్షలు రాయించనున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 379 మందిని, ఇంటర్మీడియేట్‌కు 700 మందిని గుర్తించారు. జిల్లాలో వెయ్యి మందికి పైగా మహిళలను 10వ తరగతి, ఇంటర్మీడియేట్ పూర్తి చేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తెలిపారు. ఆయా మహిళలు ఈనెలనే ఫీజు చెల్లించాలని డీఆర్‌డీఏ అధికారులు సూచించారు.

# సమస్యలు సృష్టించే వ్యక్తుల పై నిఘా ఉంచాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి విషయమును రికార్డ్‌లో నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. సామాజిక కార్యక్రమాలు, అక్రమరవాణా, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రామారావు, ఎస్సై గోపి కృష్ణ, డిసిఆర్బి ఎస్ఐ యాకూబ్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, ఎస్పి సీసీ సందీప్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోని, త్వరగా గృహప్రవేశం చేసుకోవాలి

జిల్లా హౌసింగ్ పీడీ విజయసింగ్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : లబ్ధిదారులందరూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోని, త్వరగా గృహప్రవేశం చేసుకోవాలని, జిల్లా హౌసింగ్ పీడీ విజయ్ సింగ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 141 మంది లబ్ధిదారులకు 90 మంది ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించినట్లు తెలిపారు. మిగతా 51 మంది లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ శ్రీరాములు, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్ నాయక్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, వాసాలమర్రి పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, బాలరాజు, కొండయ్య, జ్యోతి, పద్మజా, అల్తాఫ్, కరోబార్ పలుగుల ప్రశాంతి, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం

### బల్ల యాదేశ్



రాజపేట, మేజర్‌న్యూస్ : గురుకుల పాఠశాలలలో పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని యువ జన కాంగ్రెస్ జిల్లా ప్రధాన బల్ల యాదేశ్ నేత అన్నారు. మంగళవారం మండలం లోని గురుకుల పాఠశాల జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు సందర్శించి. విద్యార్థులకు వడ్డించే ఆరపదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల పై కళాశాల ప్రిన్సిపాల్‌ని యువజన కాంగ్రెస్ బృందం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాదేశ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బృందం గురుకుల పాఠశాల సందర్శించి వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించడం జరిగిందని, విద్యార్థులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారని, వాటిని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు మంగకిరణ్, రాజపేట మండల అధ్యక్షుడు బల్ల మహేష్, రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, ఎన్ఎస్ఐ మండల అధ్యక్షుడు శ్రీను, రవీందర్ నాయక్, గణేష్, కిరణ్, లక్ష్మన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే కల్వర్టు నిర్మించి ప్రమాదాలు అరికట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, తక్కెళ్ళపాడు, తడకమళ్ళ, గ్రామాలలో సమస్యల అధ్యయన యాత్రను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజానీకం ఎదురుకుంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ, మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి, తక్కెల్లపాడు, తడకమళ్ళ కు వెళ్లే దారిలో ముల్కలకాల్వ మేజర్ పై ఉన్న కల్వర్ట్ కూలిపోయి ప్రమాదకరంగా ఉన్నదని గుర్తించడం జరిగింది. అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికనా కల్వర్ట్ నిర్మించి సమస్యను పరిష్కరించి ప్రమాదాలు జరగకుండా చుడాలని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరడమైనది. సిపిఎం నిర్వహిస్తున్నటువంటి ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్నటువంటి ప్రజానీకం ఎక్కువ సంఖ్యలో హాజరై వారి అభిప్రాయాలను, సమస్యలను తెలియజేసి సిపిఎం నిర్వహించే భవిష్యత్తు పోరాటాల్లో వారి వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు చౌగాని వెంకన్న, నాగ్ హుస్సేన్, శాఖ కార్యదర్శి గుండు నాగయ్య, శంకర్, రాము, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో అసిస్మెంట్ శిబిరం ఏర్పాటు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం లోని భవిత కేంద్రం నందు వివిధ రకాల వైకల్యాలు కలిగిన18 సంవత్సరాల లోపు వారికి, డివిజన్ స్థాయిలో సహాయ ఉపకరణాలు అందించడానికి అసిస్మెంట్ శిబిరం నిర్వహించడం జరిగింది. మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల వారికి డాక్టర్స్ పరీక్షలు నిర్వహించారు. అలాగే వీరికి సహాయ ఉపకరణలకొరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 74 మంది వివిధ వైకల్యాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కోఆర్డినేటర్ కత్తుల రవీందర్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో, ఎంఈఓ లావూరి బాలు నాయక్ వివిధ మండలాల ఐ ఈ ఆర్‌టిలు పాల్గొన్నారు.

# షీ టీం అవగాహన సదస్సు




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు సిఐ. కరుణాకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదేశానుసారం స్థానిక అభ్యాస్ స్కూల్లో షీ టీం మిర్యాలగూడ వారు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. షీ టీం పని చేసే విధానం, స్త్రీలు మహిళలు విద్యార్థులు యువతులు ఇంటబైటా వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎలా సహాయం పొందు కోవాలి ఎమర్జెన్సీ లో 100 కాల్ ఎలా యూస్ చేయాలి, ఆన్లైన్ ఫ్రాడ్స్ గేమ్స్ పట్ల యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో నడుచుటకు, డ్రగ్స్ జోలికి వెళ్లకుండా మైనర్లు డ్రైవింగ్ జోలికి వెళ్లకుండా మొదలు అనేక అంశాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రభాకర్, హెచ్ జి. రవీందర్, బీసీ జేఏసీ నాయకులు చేగొండి మురళీ యాదవ్, అభ్యాస్ స్కూల్ కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# సాగర్ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

### దర్యాప్తు చేస్తున్న చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలేపల్లి రామనగర్ గ్రామ శివారులో వనమైసమ్మ గుడి వద్ద, హైదరాబాద్ హైవే పై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదుదారు అబ్దుల్ మొహమ్మద్ ఖురేషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన తండ్రి అబ్దుల్ ఖాదర్ ఖురేషి (65 ఏళ్ళు) మరియు అతని స్నేహితుడు మొహమ్మద్ ఖాజా మోహినుద్దీన్ (56 ఏళ్ళు)లు కలిసి హైదరాబాద్ వెళ్లడం కొరకు మల్లెపల్లి కి వచ్చి అక్కడే ఉన్న తమ పరిచయస్తులు షేక్ హుస్సేన్, షేక్ నజీర్, మొహమ్మద్ కలీమ్ మరియు షేక్ వాజిద్‌లతో కలిసి డీసీఎం వాహనం (నంబర్ టిఎస్ 12యుసి5095)లో హైదరాబాద్ వైపు బయలు దేరారు. 19 నాడు రాత్రి 00:30 గంటల ప్రాంతంలో వాహనం వనమైసమ్మ ఆలయం సమీపంలోని హైవేకి చేరుకున్నప్పుడు, ఒక లారీ ను రోడ్డు మీద ఎలాంటి హెచ్చరిక లైట్లు లేకుండా నిర్లక్ష్యంగా పార్క్ చేసి ఉంచడంతో, వారి డీసీఎం వాహనం ఆ లారీని వెనుకనుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అబ్దుల్ ఖాదర్ ఖురేషి మరియు మొహమ్మద్ ఖాజా మోహినుద్దీన్ గాయాలు పొందగా, ఆసుపత్రికి తరలించే మార్గంలోనే మృతి చెందారు. అంతే కాక, డీసీఎం డ్రైవర్ తోపాటుగా మరో నలుగురు గాయపడ్డారు. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

# వారాంతపు సంత తై బజార్

చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలో వారాంతపు సంత (తై బజార్) నందు వ్యాపారం నిర్వహించే చిరు వ్యాపారస్తులు తెలియజేయునది ఏమనగా చండూరు మెయిన్ రోడ్డు విస్తరణ పని జరుగుతున్నందున మెయిన్ రోడ్డు వెంట వెళ్ళే వాహనాలకు, రోడ్డు పని చేయుటకు ఇబ్బందిగా ఉన్నందున వారాంతపు సంత (తై బజార్) నందు వ్యాపారం నిర్వహించే చిరు వ్యాపారస్తులు వచ్చే శుక్రవారం నుండి నల్గొండ రోడ్డులో బస్‌స్టాండ్ దగ్గర వారాంతపు సంత (తై బజార్)ను నిర్వహించుకోవాలని పురపాలక కమిషనర్ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.

# గతాన్ని మధురంగా మార్చే ఛాయా చిత్రం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో పోటో, విడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 186 వ ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వ్యవసాయ మార్కెట్ కమిటి ఉప చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని లూయిస్ జాక్వేస్ మాండే డాగ్యూరే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ద్విచక్ర వాహన ర్యాలి చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. ఛాయా చిత్రం ఎల్లప్పుడు గుర్తుండిపోయేదని అన్నారు. ఛాయ చిత్రం తీయడం ఫోటోగ్రఫర్‌ల గోప్పతనం అని కొనియాడారు. కష్టపడి ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహయ కార్యదర్శి గంగాపురం కాటమరాజు , మండల అధ్యక్షులు తూర్పునూరి సాయిలు, ప్రధాన కార్యదర్శి చుక్క స్వామి, సహయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర, కే క్రిష్ణ, యం రామచంద్రం, కే రవి, శివ తదితరులు పాల్గోనారు.

# ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ నియమనిబంధనలు పాటించాలని పట్టణ ఎస్ఐ మోహన్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ నాగేందర్‌లు సూచించారు. మంగళవారం పట్టణంలో ఎరువుల దుకాణాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల దుకాణాదారులు రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. అధిక ధరలకు యూరియా అమ్మిన, యూరియా కొరత సృష్టించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఈవో, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మతం మరియు పేరు మార్పు

గోరుకంటి శివకుమార్ తండ్రి నరసింహ, ఇంటి నెంబర్ 6-322, బీసీ కాలనీ, భూదాన్ పోచంపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా-508284, తెలంగాణ. అనే నేను ఇస్లాం మత విశ్వాసాలను నమ్మి, నా ఇష్టపూర్వకంగా ఇస్లాం మతాన్ని స్వీకరించాను. అలాగే నా పేరును MUHAMMED MUSTAFAగా మార్చుకొన్నాను. ఆల్ ఇండియా మజ్లిస్ తామీర్- ఏ మిల్లత్ ఆదేశాలను సారం తెలంగాణ వక్ఫ్ బోర్డ్ నాకు ముస్లిం మతం సర్టిఫికెట్ కూడా జారీ చేసింది. మతము, నా పేరు మార్పు పై ఎవరికి అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను. ఫోన్ నెంబర్: 7997051052.

# పేరు మార్పు

సిందం పెంటమ్మ భర్త సిందం రాములు, గ్రామం పెద్దగూడెం, మండలం భూదాన్‌పోచంపల్లి, జిల్లా యాదాద్రి భువనగిరి -508284, తెలంగాణ. ఆధార్ కార్డులో (నెంబర్ 719715367551) నా పేరు సిందం పెంటమ్మ బదులు సిద్ధం మణెమ్మగా పేరు తప్పుగా నమోదయ్యింది. దాంతో ఆధార్ కార్డులో నా వాస్తవ పేరును సిందం పెంటమ్మగా మార్చుకుంటున్నాను. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఫోన్ నెంబర్‌కు 9121817243 తెలియజేయగలరు.

# ఖబర్దార్ వలస నాయకుల్లారా



సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ : ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో తిరిగే నాయకులకు చల్లమల్ల కృష్ణారెడ్డి గురించి మాట్లాడే హక్కు లేదాని మరోసారి చల్లమల్ల గురించి మాట్లాడితే మండలంలో అడుగు కూడా పెట్టనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య, చిలువేరు నరసింహ తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల మల్ల కృష్ణారెడ్డి పై ఇటీవల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన వాఖ్యలపై మండిపడుతున్నారు. మండల కాంగ్రెస్ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి పై చేసిన అనుచిత వాఖ్యలు వెనక్కి తీసుకుని బహిరంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు సిసలైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలవనీయకుండా నిన్న మొన్న పార్టీలోకి వచ్చిన వలస నాయకులు పెత్తనం చేలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసిన తరువాత మునుగోడులో కాంగ్రెస్ పార్టీకు జీవం పోసిన వ్యక్తి చలమల్ల కృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. చలమల్లను తిడితే రాజగోపాల్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తారని ఆశపడి కొందరు నాయకులు అవాకులు చివాకులు పెలుతున్నారని అలాంటి వారికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ సమావేశంలో సీనీయర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాడ శ్రీను, మైలరాం రాములు, చెక్క నర్సింహ్మా, బైకాని నరేందర్ యాదవ్, వెంకటేషం, నర్సింహ్మా, గోపాల్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఇట్టి ఆకు పూజలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

## బోనాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వము పెద్దపేట

## ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధగోని కృష్ణ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : బోనాల పండుగకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము పెద్దపీట వేస్తున్నదని పోలేపల్లి రాంనగర్ వనమైసమ్మ, ఆయా దేవాలయాల ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధగోని కృష్ణ అన్నారు. బోనాల సందర్భంగా ఆ ముత్యాలమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలేపల్లి రాంనగర్ గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు మహిళలు ఉన్నారు.

# ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఆలయ అర్చకులు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు సుమారు గంట పాటు,ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు వేదపండితుల,వేద మంత్రోచ్చారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. ఆలయంలోని వివిధ ఆర్జిత పూజల్లో కుటుంబ సభ్యులతో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# మునుగోడు నూతన ఎంపీడీవోగా గంగుల యుగంధర్ రెడ్డి

## - పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

## - శుభాకాంక్షలు తెలిపిన ఎంపీఓ పంచాయతీ కార్యదర్శులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం నూతన మండల అభివృద్ధి అధికారిగా గంగుల యుగంధర్ రెడ్డి మంగళవారం పదవి బాధ్యతలను చేపట్టారు. డిప్యూటేషన్ పై జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న ఆయన తిరిగి మాతృ సంస్థకు బదిలీపై మునుగోడుకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న మేకల విజయ భాస్కర్ నుంచి ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీలకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహ్మద్ ఆథర్ పర్వేజ్, పంచాయతీ కార్యదర్శుల సంఘం మునుగోడు మండల అధ్యక్షుడు చిత్రం రమేష్, కార్యదర్శులు జి.శ్రీనివాస్, కే.పుష్పలత, సరిత, బి.లింగస్వామి, బి.శ్రీనివాస్, రాగిణి, నాగరాజు, భరత్, ఏంసిఓలు సాదత్, స్టాలిన్‌లు పాల్గొన్నారు.

# నాగయ్యకు పిహెచ్‌డి డాక్టరేట్ అందచేత

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని కల్మల్‌చె ర్వు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయు డిగా విధులు నిర్వహిస్తున్న బైరి నాగయ్య



మంగళ వారం గవర్నర్, ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా పిహెచ్‌డి డాక్టరేట్ అవార్డును అందుకోడం జరిగింది. పిహెచ్ డిలో జానపాద సాహిత్యం మీద పుస్తకం రాసినందుకు అవార్డు లభించినట్లు నాగయ్య తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు,గ్రామస్తులు డాక్టరేట్ పట్టాను అందుకున్న నాగయ్యను అభినందనలు తెలియజేశారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్‌లైన్ అనుమతులు

## - ఎస్ఐ ప్రవీణ్ కుమార్



మునగాల, మేజర్‌న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన policeportal.tspolice.gov.in పోర్టల్‌లో మునగాల మండల వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ మండప నిర్వాహకులు ఆన్‌లైన్ అనుమతి ప్రక్రియ తొందరగా పూర్తి చేసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకోని నిమజ్జనం అయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. నిమజ్జనం సమయంలో ఎక్కడ కూడా డీజేలు పెట్టొద్దని చెప్పారు. పండగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# దేశంలో దొంగలు పడ్డారు

## ఓట్లు, సంపద దోచుకుంటున్న పాలకులు

## ఎడమ కాల్వకు పూర్తి స్థాయిలో నీరు అందించాలి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : దేశంలో ఉన్న సంపద కొలగొట్టేందుకు కార్పొరేట్లు, ఓట్లను పాలకులు దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. నల్గొండ జిల్లాలోనీ మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దేశ సంపదను కొంతమంది దోచుకుంటున్నారని తమ శాతం పేద ప్రజలకు దక్కాల్సిన సంపద కార్పొరేట్ల చేతిలోకి వెళ్ళిపోతుందని విమర్శించారు. వీరికి ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయని దీనివల్ల విద్యా వైద్యం రాజకీయం కార్పొరేటీకరుణ అయిపోయిందని ధ్వజమెత్తారు. దేశ ప్రజలకు చెందాల్సిన సంపద ఇష్టం వచ్చినట్టుగా దోపి చేస్తున్నారని పేర్కొన్నారు. దీనికోసం రాజకీయ పార్టీలు అధికారం కోసం పాకలాడుతున్నాయని అధికారం కోసం దేనికైనా దిగజారిపోతున్నారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అధికారం కోసం తప్పుడు మార్గాలలో అధికారాలను చేజిక్కించుకుంటుందని అందులో భాగంగా బీహార్లో తమకు ఓటు వేయని 65 లక్షల ఓటర్ను తొలగించారని తెలిపారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ సమస్యలు ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారిపోయాయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోమిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షతను విడాలని కోరారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉందని ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలనీ కోరారు. ఎడమ కాలువ ఆయకట్టులో రైతులు సాగునీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా ఎత్తిపోతలకు నీరు అందకపోవడంతో చివరి భూములకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారు దల శాఖ మంత్రిగా జిల్లాకు చెందిన ఉత్తంకుమార్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పటికీ చివరి భూములకు నీరందడం లేదని చెప్పారు. చివరి భూములకు నీరు అందే విధంగా ఎడమకాలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, శశిధర్ రెడ్డి, రేమిడల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, నాయకులు కరీం, నాగేశ్వర రావు నాయక్, రామారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# 189వ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ వేడుకలు



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోషన్ ఆధ్వర్యంలో 189వ ఫోటో గ్రాఫర్స్ దినోత్సవాన్ని గణంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకి శివ ల్యాబ్ వద్ద నుండి సెంటర్ వరకు ర్యాలి. ఉదయం 10 గంటలకి కమిటీ అందరి సమక్షంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చవ్వా వెంకట్ రెడ్డి, నడ్డి మల్లేష్ యాదవ్, ఉమ్మడి అనుముల మండల అధ్యక్షులు గుండెబోయిన నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షులు రేఖ శ్రీరామ్ యాదవ్, గడ్డమీది నాగార్జున,ప్రధాన కార్యదర్శి కట్ల రామాంజి, కోశాధికారి గురు, మాజీ ఉపాధ్యక్షులు గురజాల మహేష్, సంజీవ్ రెడ్డి రవీందర్ రెడ్డి, విజయ్, అస్లాం, సైదులు మురారి, నవీన్, సందీప్, గిరి, మహేష్, వినోద్, రామకృష్ణ, గణేష్, వెంకటేష్ తదితర ఫోటోగ్రాఫర్‌లు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** ఫోటో గ్రఫీ సృషికర్త లూయిస్ జూకాస్ మండే డాగురే జయంతిని



పురస్కరించుకొని జరుపుకునే ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవంలో బాగంగా మంగళ వారం మోత్కూరు మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంత రం కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ మండల అధ్యక్షుడు చీమల వీరస్వామి మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని కోరారు. మారుతున్న టెక్నాలజీని అనుకరిస్తూ ఫోటో గ్రఫీలో మెళకువలు నేర్చుకొని వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని కోరారు. జిల్లా భాద్యులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు మహేష్, వేణు మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ల భద్రతకోసం రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన కుటుంబ భరోసాలో అందరు ఫోటో గ్రాఫర్లు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ శ్రీను, చేపూరి అనిల్, గొడిశాల రమేష్, జిక్కి, కోమటి జనార్దన్, మందుల సురేష్, సాజిత్, ఎడ్ల ప్రవీణ్, అస్లాం, గుండు మహేష్, ఉప్పల రాజశేఖర్, పాలోజు శేఖరాచారి, తాండ్రల మహేష్, బూడిద మహేష్, జట్టంగి ప్రవీణ్, సాయి వికాస్, పబ్బు ప్రవీణ్, ఎండి రషీద్, అనిల్, భాస్కర్, గణేష్ పాల్గొన్నారు.

**కోదాడ :** కోదాడలో మంగళవారం186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఫోటోగ్రాఫర్లు ఘనంగా జరిపారు. సందర్భంగా కోదాడ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురెగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని, సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు పిలుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ సాయి వంశీ రాంబాబు, శ్యామల సైదులు, సలిగంటి మురళి, కృష్ణ, విష్ణు, సైదాచారి, సైదా, ఫసి, మార్ల శేఖర్ రెడ్డి, నాగరాజు, నరసింహారావు, సురేష్, శ్రవణ్, మనీ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



**చింతపల్లి :** బీజే గార్డెన్ వి.టి.నగర్, మాల్‌లో చింతపల్లి, మాల్ మండల ఫోటో,



వీడియో గ్రాపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫోటోగ్రఫీ వేడుకలు నిర్వహించారు. కెమేరా సృష్టికర్తలు లూయిస్ డాగురే (ఫ్రాన్స్), శ్రీ జోసఫ్ నెఫ్సీ, (ఫ్రాన్స్), టాల్ బట్, (ఇంగ్లాండ్), మనలాంటి ఎంతోమంది కళాకారులకు ఫోటో గ్రాఫర్లకు ఉపాధిని కల్పించిన మహనీయులు అని పలువురు అన్నారు. ఫోటోగ్రఫీ అనేది, కులం మతం ప్రాంతం భాషా భేదం లేకుండా ప్రపంచమంతా విస్తరించిన ఈ వ్యవస్థలో నా జీవన ప్రయాణం కొనసాగుతున్నందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఈ వ్యవస్థలో ప్రభుత్వం నుండి ఆర్థికసహాయం లేకపోయినా ఎంతోమంది నిరుద్యోగులు జీవనోపాది కొనసాగిస్తున్నారు. ఫోటోగ్రఫీ కళాకారులు అందరు సఖ్యతగా ఒకరికొకరు సహకరించుకొంటూ కలిసి మెలసి, భావితరాలకు ఆదర్శం గా ఉండాలని మనస్పూర్తిగ కోరుకుంటున్నాను. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వాలు మనందరిని కళాకారులుగా గుర్తించాలి. ఈ కార్యక్రమంలో చింతపల్లి, మాల్ ఫోటో వీడియో అసోసియేషన్ మండల అధ్యక్షుడు వెలుగు శ్రీను, రాజు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు రాజేష్ సాగర్, మట్ట జంగయ్య గౌడ్, నర్సింగ్ కృష్ణ, శ్రీరాములు, లక్ష్మణ్ సాగర్, రఘు, గిరి, రమేష్, నయీమ్, శ్రీను, క్రాంతి కుమార్, కిరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం



పట్టణంలోని టౌన్‌హాల్‌లో ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు కెమెరా సృష్టికర్త అయిన లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల నూతనంగా పట్టణ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి.మోహన్ బాబును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

**నాగార్జునసాగర్ :** పట్టణంలోని ఫోటోగ్రాఫర్లు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ



వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ డ్యాం పరిసరాలలో ఫోటోగ్రాఫర్లు కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. పలువురు సీనియర్ పోటోగ్రాఫర్లను నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే, మంత్రి కుందూరు జానారెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలోని సీనియర్ ఫోటో గ్రాఫర్‌గా పేరు ఉన్న నాగేశ్వరరావును జానారెడ్డి నివాసంలో ఘనంగా సత్కరించారు. 45 సంవత్సరాలుగా నాగేశ్వరరావు ఫోటోగ్రాఫర్‌గా విశిష్టమైన సేవలు అందించాడని జానారెడ్డి కొనియాడారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ మధురాను భూతులకు గుర్తుగా ఫోటోగ్రఫీ నిలుస్తుందన్నారు.కార్యక్ర మంలో శంకర్‌రావు, నరసింహ, నరేందర్, వెంకటేశ్వర్లు, కనకరాజు, శంకర్, శివ, నాగులు, అప్పారావు, స్వతంత్ర, సురేష్, శ్రీను, అమ్మోరియా, కోదండం, తాతీలు, రాజు, ప్రసాద్, వెంకటేష్, ధనరాజ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఫోటోగ్రాఫర్లు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ రవీందర్‌నాయక్‌ను ఫోటోగ్రాఫర్లు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఫోటోగ్రాఫర్లు అనాధలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు శ్రీనివాసచారి, శ్రీరాములు, మచ్చ రవి, శివకోటి, నరసింహాచారి,నీల సందీప్, బెంజిమెన్, సందీప్‌వర్మ, లతీఫ్, వెంకటేశ్వర్లు, సైదులు,గణేష్, గౌస్,రాపోలు సురేష్, మనోహర్,రవి, మధు, కిషోర్, నాగార్జున పాల్గొన్నారు.



**తిరుమలగిరి :** 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకోని



తిరుమలగిరి మండల కేంద్రంలో పూలే చౌరస్తా వద్ద కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫోటో వీడియో అసోషియేషన్ ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి మాట్లాడుతూ ఫోటో అంటే కేవలం బొమ్మ కాదని వంద మాటల భావాలను ఒక ఫోటో వ్యక్తపరుస్తుందని గతించిన చరిత్రకు ఆధారమని ఫోటో యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వర్లును ఫోటోగ్రాఫర్ అసోషియేషన్ సభ్యులందరు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఫోటో అండ్ వీడియో అసోషియేషన్ మండల అధ్యక్షుడు సుంకరి సుధీర్, ప్రధాన కార్యదర్శి దామెర రమేష్, కోశాధికారి సాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము భాస్కర్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు కిష్టునాయక్, శంకర్, కళాశ్రీ ప్రవీణ్, శ్రీను, గంగాధర్, పరశురాం, వెంకట్, అర్జున్, సురేష్, సందీప్, నరేష్, జియా, రమేష్, మహేష్, ఉదయ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా.గుండాల మురళిధర్, పద్మారెడ్డి, శ్రీనివాస్, మురళి, వెంకటేశ్వర్లు, రమేష్, సుందర్, గిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి హుండీ లెక్కింపు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి పుణ్యక్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో హుండీలోని కానుకలను మంగళవారం లెక్కించారు. 27 రోజుల హుండీ ఆదాయం కొండకిందగల ఆధ్యాత్మిక వాడలో గల శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపం హాల్ 2లో హుండీ లెక్కింపుచేపట్టారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి 27 రోజుల హుండీ లెక్కింపు ఆదాయం మొత్తం 2,35,32,627 రూపాయలు స్వామివారి ఖజానాకు సమకూరిందని ఆలయ ఈవో వెంకటరావు తెలిపారు. ఈ ఆదాయం 27 రోజులదన్నారు. అలాగే వివిధ దేశాల నుండి విదేశీ డాలర్లు కూడా భక్తులు స్వామి వారికి సమర్పించారని ఆలయ అధికారులు తెలిపారు. అత్యధికంగా అమెరికా డాలర్లు భక్తులు స్వామివారికి సమర్పించినట్లు అధికారులు తెలిపారు. వరుససెలవులు రావటంతో భక్తులు అధిక సంఖ్యలో యాదగిరి గుట్ట ఆలయానికి విచ్చేసి, ఆర్జిత సేవలు మొక్కు కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, శ్రావణ మాసం కావటంతో మొక్కులు చెల్లించుకున్నారని అందుచేత ఆదాయం పెరిగిందని చెప్పవచ్చు.

### నానో యూరియా నానో డీఏపీ పై

# రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి చంద్రిక

చండూరు, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని బంగారిగడ్డ గ్రామానికి చెందిన సుంకరి యాదగిరి ప్రత్తి చేనులో నానో యూరియా, నానో డిఎపి వాడకం పైన అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి చంద్రిక మాట్లాడుతూ రైతు లకి నానో యూరియా, నానో డిఎపి పంట దిగుబడి పెంచడంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుందని, అంతే కాకుండా రైతులకి ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, పద్మజ, ఇఫ్కో సిబ్బంది శంకర్, రైతులు సుంకరి మారెమ్మ, యాదగిరి, నర్సింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియా రైతులకు ఎంతో ఉపయోగకరం

## మండల వ్యవసాయ అధికారి పద్మ



బీబీనగర్,మేజర్,న్యూస్ః నానో యూరియా,నానో డీఏపీ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి పద్మ అన్నారు.మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ పోలాలను సందర్శించి నానో యూరియా పట్ల రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నానో యూరియాలోను యూరియాతో సమానమైన నత్రజని ఉంటుందని దీన్ని వినియోగించడం చాల సులభంగా ఉండటమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని తెలిపారు.నానో యూరియా ఎకరానికి అర లీటరు సరిపోతుందని లీటరు నీటిలో 2-4 ఎమ్ఎల్ నానో యూరియాను కలిసి స్ప్రే చేయాలని అన్నారు.నానో యూరియా వాడటం వలన 80శాతం నత్రజని మొక్కలకు నేరుగా అందుతుందని సాధరణ యూరియా 50శాతం మాత్రమే అందుతుందని తెలిపారు.నానో యూరియా నేరుగా మొక్కలకు గాని పంట పోలాలకు స్ప్రే చేయడం వలన ఎక్కువ మోతాదులో నత్రజని అంది మొక్క దృఢంగా తయారవుతుందని తెలిపారు.యూరియా బస్తా 267 రూపాయలు,డీఏపీ బస్తా 1400 కాగ,అర లీటర్ నానో యూరియా 225 రూపాయలకు నానో డీఏపీ 800లకు లభిస్తుందని ఇది ఎకరం పంటకు సరిపోతుందని తెలిపారు.నానోయూరియా వలన ఖర్చు ఆదా చేసుకోవడమే కాకుండా అధిక దిగుబడి లభిస్తుందని,యూరియా కొరత ఉన్నప్పుడు నానో యూరియా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు.

**చింతలపాలెం ః** నానో యూరియా వాడే విధంగా వ్యవసాయ అధికారులు,ఎరువుల



డీలర్లు రైతులను ప్రోత్సహించాలని హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రలోని ఎరువుల దుకాణాలను ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన యూరియా ఎరువు యొక్క నిల్వ, అమ్మకాలు గురించి ఎరువుల దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు.యూరియా అమ్మేటప్పుడు రైతుల యొక్క భూమి ఆధారంగా యూరియా అమ్మకాలు చేయాలని, యూరియా అమ్మిన వెంటనే ఈ పాస్ మెషిన్‌లో అప్‌డేట్ చేయానలి, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్ట్రర్స్ మెంటైన్ చేయాలని ఎరువుల దుకాణదారులకు సూచించారు.అధిక మొత్తంలో యూరియా అమ్మరాదన్నారు.పిఏసిఎస్,ఎస్ఎం ట్రేడర్స్‌ను దుకాణాల రికార్డ్స్‌ను పరిశీలించారు.కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఏవో శశాంక్, సొసైటీ చైర్మన్ రంగాచారి, డీలర్స్, రైతులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం మంగళవారం 79వ రోజుకు చేరింది. మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డులోని నేతాజీనగర్, ఎన్టీఆర్ నగర్ నందు వార్డు ప్రజలు తడిపొడి చెత్తపై,



ఇంటిలో కంపోస్టు ఎరువు తయారు చేసుకునే విధానంపై మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, అధికారులు అవగాహన కల్పించారు. మున్సిపల్ సిబ్బందిచే రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పీలు, ఎస్‌హెచ్‌జీ స భ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలకు ఎంపికైన శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః హైదరాబాద్‌లోని హకీంపేటలో ఉన్న క్రీడా పాఠశాలకు స్థానిక శ్రీచైతన్య పాఠశాలకు చెందిన నాల్గవ తరగతి విద్యార్థులైన పంగ శ్యాంకుమార్, కోలపూడి శ్రీమాన్‌లను మంగళవారం అభినందించి మాట్లాడారు.ఈ సందర్భంగా క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ పోసాని వెంకట రమణారావు అభినందించి మాట్లాడారు. ఎంచుకున్న క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు వారికి ఇష్టమైన ఇతర రంగాలలో కూడా రాణించేందుకు ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్, నాగకన్య, పీఈటీలు నవీన్, లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పంగా నరసింహారావు, కోలపూడి శ్రీనాథ్ పాల్గొన్నారు.

## దివీస్ పరిశ్రమలో మత్తు పదార్థల వినియోగానికి వ్యతిరేఖంగా

# అవగాహన సదస్సు

## – అవగాహన సదస్సులో పాల్గొన్న సుపర్నెంట్ విష్ణు మూర్తి



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః మత్తు పదార్థలను, మాదక ద్రవ్యాలను సేవిస్తున్న వారి జీవితాలను అది చిత్తు చేస్తుందని యువ త డ్రక్స్ కి దూరంగా ఉండాలని ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ సుపర్నెంట్ విష్ణు మూర్తి అన్నారు. మంగళవారం మండల పరిధి దివీస్ పరిశ్రమలో మాదక ద్రవ్యల సేకరించడం వల్ల కలిగే దుష్పరినామలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎక్సైజ్ శాఖ అదికారులు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యలు, మత్తు పానియాలు అలవాటుపడితే జీవితాలు సర్వనాశనం అవుతాయన్నారు. తద్వార కుటుంబాలు దుర్భర దరిద్రాన్ని అనుభవించాల్సి వస్తుందని తెలిపారు. మాదక ద్రవ్యల వల్ల ఎన్నో ఆనారోగ్యాలు సంక్రమిస్తాయన్నారు. మాదక ద్రవ్యలు సేవించి బాధపడటం కంటే మాదక ద్రవ్యం సేవించకుండా జాగ్రత పడటం మేలన్నారు. మాదక ద్రవ్యలు, మత్తుపానియాలు వినియోగానికి వ్యతిరేఖంగా ప్రతిజ చేసారు. కార్యక్రమంలో ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ రామన్నపేట స్టేషన్ సిఐ బాలజీ నాయక్, ఎస్ ఐ శంకర్, పరిశ్రమ జనరల్ మేనేజర్ పి సుధాకర్, లైజన్ ఆఫీసర బి కిశోర్ కుమార్, దివీస్ ప్రతినిధులు కే శివ ప్రసాద్, బి గోపి, ఎస్ సాయిక్రిష్ణ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహానికి బ్రాస్ కవచాలు బహుకరించిన వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని కొండమడుగు గ్రామంలో పెద్దమ్మ తల్లి అమ్మవారి విగ్రహానికి వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి దాదాపు 1,15000 వేల రూపాయల విలువ చేసే బ్రాస్ కవచాలను ఆలయ కమిటి సభ్యులకు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ అరిగే వెంకటేష్,పెంటబోయిన రాము,గౌరవ అధ్యక్షులు అరుముళ్ల జహంగీర్, అరుముళ్ల యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## – సిఐ చరందరాజు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ చరమంద రాజు కోరారు. మంగళవారం స్థానికంగా టౌన్ హాల్‌లో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు పోలీస్‌శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసు కోవాలన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం నుండి విగ్రహాలు నిమజ్జనం చేసేంతవరకు గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రాత్రి సమయాల్లో గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసే విద్యుత్ సరఫరా పట్ల కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు.సమావేశంలో ఎస్ఐ మోహన్ బాబు,విద్యుత్ ఏఈ రాంప్రసాద్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఆర్ఐలు శ్రీనివాస్, షరీఫ్, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# గంధమల్ల గ్రామానికి జలకల

## చెరువుకు ప్రత్యేక పూజలు

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి మత్తడిలు దూకుతున్నాయనీ తుర్కపల్లి మండలంలో అతి పెద్ద చెరువు గంధమల్ల కూడా అలుగు పోస్తుందన్నారు. గంగమ్మకు,చీర, కుంకుమ, పసుపు సమర్పించి, హారతులిచ్చి, కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, వర్షం లేని సమయంలో గందమల్ల, చెరువును నింపడం దానితోపాటు మిగతా చర్లను నింపడం జరిగిందన్నారు. ఇప్పుడు వరుణ దేవుడు కరుణించి వర్షం సమృద్ధిగా పడి చెరువులన్నీ నిండి అలుగు పారడం జరుగుతుందని ఈ సందర్భంగా రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం కురుమ
- గడప గడపకు కూసుకుంట్ల చేసిన అభివృద్ధే మీరు చేసింది శూన్యం
- అభివృద్ధి ప్రదాత కూసుకుంట్లను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే అనుచరులకు లేదు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం అని మునుగోడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం కురుమ హెచ్చరించారు. మునుగోడు మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మహాలక్ష్మి ఫంక్షనల్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిలదీసే దమ్ముంది నీకు, అభివృద్ధి చేసి చూపించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి హితవు పలికారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మీద మాట్లాడే అర్హత రాజగోపాల్ రెడ్డి పెంపుడు కుక్కలకు లేదని నోరు అదుపులో పెట్టుకోవాలనీ హెచ్చరించారు. అన్ని రకాలుగా అభివృధి చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మీద ఏవేవో అవాకులు, చివాకులు చేస్తున్నారని ఖబర్దార్ అని మండిపడ్డారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనుచరులు తెలిసి తెలియక ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అయినా మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి జరుగలేదని ఆరోపించారు. గత ఉప ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం 570 కోట్ల రూపాయల నిధులు తెచ్చి గ్రామ గ్రామాన అభివృద్ధి చేసిన ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికే దక్కిందన్నారు. మా ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి జరిగింది. మీ ప్రభుత్వం ఏర్పడినాక ఎంత అభివృద్ధి జరిగిందని అనేది స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ముఖాముఖి ఏర్పాటు చేసుకుందాము సవాలు విసిరారు. జిల్లా మంత్రి మీ సోదరుడు అయి ఉండి ఏనాడు నియోజకవర్గానికి తీసుకురాలేదని విమర్శించారు. మంత్రి పదవిపై ఉన్న ధ్యాస నియోజకవర్గం పై లేదన్నారు. అభివృద్ధికి మంత్రి ఎందుకు అడ్డువస్తుందో చెప్పాలనీ సూటిగా ప్రశ్నించారు. అధికారి పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి ముఖ్యమంత్రి ఒక్క రూపాయలు నిధులు ఇవ్వడం లేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు అనుచిత వ్యాఖ్యలు చేసే ముందు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని కబర్దార్ అన్నారు. లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని తేల్చి చెప్పారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన కల్మషం లేకుండా నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్, జిల్లా నాయకులు పోలగొని సైదులు గౌడ్, సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్‌లు మేకల శ్రీనివాస్ రెడ్డి ఎల్లంకి యాదగిరి, ఎరుకొండ శ్రీనివాస్, ఏడవల్లి సురేష్ కుమార్, ఈద శరత్ బాబు, ధాం నరసింహ, అయితగోని విజయ్, దెందే



మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్‌లు దోటీ కరుణాకర్, బండారు శ్రీనివాస్, పందుల సురేష్, దుబ్బ రాజు, సింగం సైదులు, సురిగి రవి, ఎల్లంకి శ్రీశైలం, గురజాల శ్రావణ్, గుర్రాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల న్యాయ పోరాటం

## ఆశా వర్కర్ల న్యాయ పోరాటం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : వైద్య కిందిస్థాయి సిబ్బంది ఆశా వర్కర్లు కొన్ని సంవత్సరాలుగా తమకు వేతనం పెంచాలని న్యాయమైన డిమాండ్లతో మంగళవారం ప్రభుత్వ హాస్పిటల్ వద్ద సిఐటియు నాయకులతో కలిసి ధర్నాకు దిగారు. మర్రిగూడ ప్రాథమిక హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ కి ఆశాలు 18 డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వీరికి మద్దతుగా జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పాల్గొని మాట్లాడారు. ఆశాలు ఆర్థిక ఇబ్బందుల గురవుతున్నారని పెండింగ్ లో ఉన్న వేతనాలు సకాలంలో చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశలకు నిర్ణీతమైన 18 వేల వేతనం అందిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ ఏఎన్ఎం జిఎన్ఎమ్ ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం జిఎన్ఎమ్ పోస్టులు డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ వెంటనే ఉత్తర్వులు దారి చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్వోజ్ రామలింగాచారి, భాగ్యమ్మ, వసంత, పద్మ, అరుణ, విజయమ్మ, శోభ, యాదమ్మ, యాదమ్మ, సునీత, మంజుల, దుర్గమ్మ, సబిత రాఘవేంద్ర, అనిత తదితరులు పాల్గొన్నారు.




# నానో యూరియా పై రైతులకు అవగాహన

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి మిర్యాలగూడ పరిధిలోని పలు ఎరువుల షాపులను సందర్శించారు అందులో భాగంగా వారు రైతులతో మాట్లాడుతూ నానో యూరియా మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. నానో యూరియా వల్ల భూసారం పెరుగుతుంది ఉన్నత్రజని వినియోగశాతం అధికంగా ఉంటుందని మొక్క దాన్ని సులభంగా తీసుకొని ఆరోగ్యంగా చీడపీడలకు తట్టుకునే స్వభావంతో ఉంటుందని, అధిక పిలకలు వచ్చి పైరు ఆరోగ్యంగా ఉంటుందని మరియు రైతులకు తక్కువ ఖర్చుతో యూరియా సమస్యను తీరుతుందని వారు రైతులకు అవగాహన కల్పించారు. కావున రైతు సోదరులందరూ గ్రానులర్ రూపంలో ఉన్న యూరియాకు బదులు నానో యూరియా నానో డీఏపీ వాడుకుంటూ పంట పెట్టుబడి తగ్గించుకోవాలని ఈ యొక్క నానో యూరియాను, ఇతర పురుగుమందులతోనూ కలిపి పిచికారి చేసుకుంటే అధిక లాభం ఉంటుందని రైతులను కోరారు వారి వెంట ఏఈఓలు గోపి, షఫీ, ఏఈవో రమేష్,ఆఫ్రిన్ బిందు రైతులు ఉన్నారు.



# కంటి చూపుతో బాధపడే వారికి బాసటగా కోమటిరెడ్డి ఫౌండేషన్

## ఆపరేషన్ చేసుకున్న 171 మందికి సెకండ్ రివ్యూ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కంటికి సంబంధించినటువంటి సమస్యలతో బాధపడే వారికి బాసటగా నిలుస్తుంది కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 13న మర్రిగూడ మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన సంగతి పాఠకులకు విధితమే. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 900 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 220 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో 171 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. ఆపరేషన్ పూర్తయిన వారి కన్ను పనితీరు గురించి మంగళవారం మర్రిగూడ హైస్కూల్లో డాక్టర్ల బృందం రివ్యూ నిర్వహించారు. కంటిచూపును పరిశీలించి సలహాలు సూచనలు అందించారు. కంటికి సంబంధించిన చిన్న చిన్న సమస్యలతో బాధపడే వారికి ఆపరేషన్ లేకుండా కళ్లద్దాలను అందించారు. మండల వ్యాప్తంగా 245 మందికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఉచితంగా అందించిన కళ్ళజోళ్లను స్థానిక నాయకులు పంపిణీ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దయవల్ల ఉచితంగా అందించిన కళ్ళజోడు పెట్టుకొని పేపర్ క్లియర్‌గా చదువుతున్నామని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్, మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, మండల యూత్ నాయకులు కొడాల అల్వాల్ రెడ్డి, మాజీ సర్పంచులు ఐతపాక జంగయ్య, లక్ష్మీ ప్రసన్న రవి, కంచుకట్ల సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగుటి శేఖర్, ఎలిమినేటి సత్తిరెడ్డి, మేతరి శంకర్, బడేటి వెంకటేష్, గొట్టిముక్కుల ప్రకాష్, వార్డు సభ్యులు ఎండి యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.







# బిజెపి జిల్లా పధికారులకు నియామక పత్రాలు అందజేత

## జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్ రెడ్డి




నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : బిజెపి జిల్లా పదాధికారులకు నియామక పత్రాలను మంగళవారం జిల్లా అధ్యక్షుడు డా.నాగం వర్షిత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కమిటీలో బిసి, ఎస్సిలకు 70 శాతం సముచిత స్థానం కల్పించామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని లక్ష్యంగా చేసుకుని అనుసరించాల్సిన వ్యూహాల పై నూతన పదాధికారులకు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం తెలియజేసారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ ఒకటేనన్నారు. గ్రామ, మండల, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, అమలు అవుతున్న సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధమా.. అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో, కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి మంత్రంతో ప్రజల ముందుకు వెళ్తాం, ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తామని చెప్పారు. బీసీలకు ద్రోహం చేస్తూ నిత్యం బీసీ జపంతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. ఓబీసీలను ఉద్ధరించింది తానేనని చెప్పుకుంటున్న రాహుల్ గాంధీకి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ అభ్యర్థి దొరకకపోవడం సిగ్గుచేటన్నారు. బిజెపికి అవకాశం వచ్చిన ప్రతిసారి దేశ అత్యున్నత స్థానంలో ఒక్కో వర్గానికి చెందిన వారిని నియమించిందని గుర్తు చేశారు. మైనార్టీ వర్గానికి చెందిన అబ్దుల్ కలాం, దళిత వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్, ఆదివాసీ గిరిజన బిడ్డ ద్రౌపది ముర్మ లను రాష్ట్రపతులుగా చేసిన ఘనత బిజెపిదే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతేపాక లింగస్వామీ, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, మండల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ, పకీరు మోహన్ రెడ్డి, శాగ చంద్రశేఖర్ రెడ్డి, బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, సజ్జల నాగిరెడ్డి, వనం నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఇస్లావత్ బాలాజీ, తాటిపాముల శివకృష్ణ, యిరిగి శెట్టి అనిత, పబ్బు వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి కాసాల జనార్దన్ రెడ్డి, జిల్లా కో కోశాధికారి తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, బిజెపి కార్యాలయ కార్యదర్శి గోశెట్టి భద్రమ్మ, కార్యాలయ సహా కార్యదర్శి మంగళపల్లి కృష్ణమూర్తి, ఐటీ కన్వీనర్ వేణు పాల్గొన్నారు.

# రెగ్యులర్ డిగ్రీకి సమానంగా అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ

## - ప్రొఫెసర్ ధర్మానాయక్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ ఓపెన్ డిగ్రీకి రెగ్యులర్ డిగ్రీతో సమానంగా విలువ ఉన్నదని జేడీ ప్రొఫెసర్ ధర్మానాయక్ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రహత్ ఖానం అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రస్తుత విసి అయినటువంటి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వివిధ వినూతన కార్యక్రమాలను ప్రవేశపెట్టి యూనివర్సిటీని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో ఏ యూనివర్సిటీలో లేనటువంటి కోర్సులు మన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉన్నాయని, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడినటువంటి వర్గాల వాళ్ళు, చదువును మధ్యలో ఆపేసినటువంటి వాళ్ళు, బయట ఏదైనా ప్రైవేట్ కంపెనీలలో గాని, ఎక్కడైనా పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తున్నటువంటి వాళ్ళు వీటిని ఉపయోగించుకొని డిగ్రీని పూర్తిచేసుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రహత్ ఖానం మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు ప్రవేశపెట్టేటువంటి అవకాశం ఉన్నదని, ఒకేసారి డ్యూయల్ డిగ్రీ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది కాబట్టి, ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్నటువంటి వాళ్ళు అంటే బీటెక్, ఎంబిబిఎస్, పాలిటెక్నిక్ చేసినటువంటి వాళ్ళు ఈ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. రామన్నపేట అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.చిన్నబాబు మాట్లాడుతూ అనేక కారణాలవల్ల ఉన్నత విద్యను మధ్యలో ఆపేసినటువంటి వాళ్లకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అనేటువంటిది ఉన్నత విద్యను పూర్తి చేయడానికి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో ప్రవేశం పొందే ఆదివాసి గిరిజనులకు గాను ఎలాంటి ఫీజులు లేవని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ హత్ ఖానం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, అధ్యయన కేంద్ర కౌన్సిలర్లు బి.అమర్, టి.ప్రశాంత్, జె.నరేష్ ఎ.ఆంజనేయులు, తాటిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# చిట్యాల బ్రిడ్జి నుండి చౌటుప్పల్ రోడ్డు వరకు బైపాస్ నిర్మాణం చేపట్టాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నుండి చిట్యాలకు వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జ్ వద్ద నుండి మడేలయ్యా గుడి వెనుక భాగం నుండి చౌటుప్పల ప్రధాన రహదారికి బైపాస్ నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని వార్డులోని ఇంటింటికి తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. పలు వీధుల్లో మురికి కాల్వాల నిర్మాణం లేకపోవడంతో మురికి నీరు ఎక్కడికి అక్కడ నిలిసిపోయి గ్రామ ప్రజలు వ్యాధిన బారిన పడుతున్నారు అని ఆరోపించారు. రజక కాలనీలో, చండూ రు రోడ్డులోని చిక్కుల నరసింహ ఇంటి నుండి లక్ష్మీదేవి గూడెం వరకు సీసీ రోడ్డుతో పాటు రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువ నిర్మాణం చెప్పటాలని డిమాండ్ చేశారు. రజక కాలనీతో పాటు రెండో వార్డులో కృష్ణా జలాలు రాక తాగునీటి కోసం గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. నల్గొండ నుండి చౌటుప్పల్‌కు వెళ్లే రహదారి, మునుగోడు నుండి చండూ రుకు వెళ్లే నాలుగు వరుసల రహదారుల నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయని అన్నారు. నిర్మాణ పనులలో ఆలస్యం జరగకుండా పనులను వేగవంతం చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలోని 14 వార్డులలో సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వీధులలో సీసీ రోడ్లు లేని వీధులలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసి, వీధుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండాకాల నీలలో వారానికోసారి దోమల మందిని పిచికారి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, పాలకూరి రాజు, పాలకూరి సాయమ్మ, రెవెల్లి సైదులు, రెవెల్లి సత్యనారాయణ, రెవెల్లి అనిల్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి

## ఎంపీడీవో ఆవుల రాములు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఆవుల రాములు తెలిపారు. మంగళవారం మండలంలోని సిరిపురం, సర్నెనిగూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జ్యోతి, సుధ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగరాజుకు డాక్టరేట్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలానికి చెందిన నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ నకిరేకంటి నాగరాజు ఇస్రో చైర్మన్ వి.నారాయనన్ చేతులమీదుగా డాక్టరేట్ పట్టా స్వీకరించారు. మంగళవారం నిర్వహించిన ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఈ పట్టాను స్వీకరించానని డాక్టర్ నకిరేకంటి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ దళిత్ కహానియో మే చిత్రత్ దళిత్ జీవన్ కా యథార్థ్ మే 1980-2010 కే సందర్భ మే అను అంశం పై థీసిస్ సమర్పించిన సందర్భంగా ఈ రోజు నిర్వహించిన స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ చేతుల మీదుగా నాగార్జున స్కూల్ కరెస్పాండంట్ నకిరేకంటి నాగరాజు డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

# స్టేట్ ఫస్ట్ అవార్డు గెలుపొందిన సూర్య దినపత్రిక ఫోటోగ్రాఫర్ సిహెచ్.నరేందర్



నల్గొండ, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్‌లో అవార్డు కార్యక్రమంలో స్టేట్ ఫస్ట్ గెలుపొందిన సూర్య దినపత్రిక ఫోటోగ్రాఫర్ చిలుముల నరేందర్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, మీడియా అకాడమిక్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐ అండ్ పిఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, చేతుల మీదుగా మెమొంటో శాలువా 20000చెక్కు ఇచ్చి ఘనంగా సన్మానించారు.

# సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఏవో పద్మజ

రాజాపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన సేంద్రియ రైతు ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్ వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారిని పద్మజ సందర్శించారు. పూర్తి సేంద్రియ విధానంలో సాగు చేస్తున్నటువంటి వివిధ రకాల పంటలను చూసి, రైతు ద్వారా వివరాలు అడిగి తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినీత, భవ్యత ఉన్నారు.